
మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
గురువారం | 29 | జూన్ | 2023 | పేజీలు : 6



## కెటిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే



జగిత్యాల ప్రతినిధి, జూన్ 28 (మనం న్యూస్)ః రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులతో పాటు చివరి దశలో ఉన్న డబుల్ బెడ్ రూంల కోసం తాగునీటి సౌకర్యం, కరెంట్ సదుపాయం కల్పించేందుకు నిధులు విడుదల చేసేందుకు కృషి చేసిన కెటిఆర్‌తో పాటు మంత్రి ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జగిత్యాల రూరల్ ఎంపిపి రాజేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు.

# వైభవంగా జగన్నాథ రథయాత్ర





కరీంనగర్, జూన్ 28 (మనం న్యూస్): ఇస్కాన్, ప్రజ్ఞా భారతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సుభద్రా బలభద్ర సమేత జగన్నాథరథయాత్ర వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు రథాన్ని లాగి భక్తిని చాటుకున్నారు. రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు నిర్వాహక సంస్థల బాధ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, సిపి సుబ్బారాయుడులు సతీసమేతంగా రథయాత్రలో పాల్గొని జగన్నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.







## బిఆర్‌ఎస్ అవినీతిపై కేంద్రం ఎందుకు విచారణ చేపట్టడం లేదు

- బిజెపి, బిఆర్‌ఎస్‌లు కలిసే ముందుకు సాగుతున్నాయి
- లక్షల కోట్ల ఆర్థిక భారానికి కారకుడిగా కెసిఆర్ చరిత్రలో నిలిచిపోతారు
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కెసిఆర్ అవినీతిపై విచారణ జరిపిస్తాం

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 28 (మనం న్యూస్)ః తెలంగాణలో బిఆర్‌ఎస్ అవినీతి కార్యకలాపాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎందుకు విచారణ చేపట్టడం లేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ, సీనియర్ కాంగ్రెస్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల కోసం బిజెపి, బిఆర్‌ఎస్‌లు కలిసే ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో జరిగిన లక్షల కోట్ల రూపాయల ఆర్థిక భారానికి కారకుడిగా సిఎం కెసిఆర్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. 38 వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించాల్సిన ప్రాజెక్టును లక్షా 50వేల కోట్లకు తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రధాని మోడీ కనుసన్నల్లోనే మిగతా 2లో..

## తమిళనాడు బిజెపి నాయకులకు ఘన స్వాగతం పలికిన నాయకులు

2 లో



## బిఆర్ఎస్ అవినీతిపై కేంద్రం ఎందుకు విచారణ చేపట్టడం లేదు

మొదటి పేజీ తరువాయి..

కొనసాగిందని ఆరోపించారు. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు గుదిబండగా మారిందని, భవిష్యత్‌లో ఏ ప్రభుత్వం వచ్చినా ఇదే పరిస్థితి నెలకొంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిలిచిపోతుందన్నారు. ప్రాజెక్టు నిర్వహణకోసం ప్రతీనెల సుమారు 24 వేల కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని, ఇంత భారీ మొత్తం చెల్లించే పరిస్థితిలో తెలంగాణ రాష్ట్రం లేదని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన అనంతరం కెసిఆర్ అవినీతి కార్యకలాపాలపై సమగ్ర విచారణ చేపడతామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా లభించకపోవడానికి కారణం ఏమిటో బిజెపి ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్, బిజెపిల మధ్య ఎలాంటి మైత్రి ఒప్పందం లేక పోతే కేంద్రం తక్షణమే విచారణకు ఆదేశించాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మేడిపల్లి సత్యం, కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మైనారిటీ సెల్ నేత ఎండి.తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన డిఐజి



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 28 (మనం న్యూస్)ః ఈ నెల 30వ తేదీన సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో కొనసాగుతోన్న ఏర్పాట్లను కరీంనగర్ డిఐజి రమేష్ నాయుడు, జిల్లా ఎస్పీ కె.సురేష్‌కుమార్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రత ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాల ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్, పార్కింగ్, స్థలాలను సందర్శించి రూట్ మ్యాప్ వివరాలు తెలుసుకున్నారు. భద్రత, బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్ , కాగజ్ నగర్ డిఎస్పీ కరుణాకర్, సిఐ లు, ఆర్. ఐ లు, ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ



తిమ్మాపూర్, జూన్ 28 (మనం న్యూస్)ః తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలో బుధవారం 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న నూతన మహిళ సంఘం భవన నిర్మాణ పనులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సర్పంచ్ జక్కని శ్రీవాణి- రవీందర్ తో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక హంగులతో నిర్మించనున్న ఈ భవనాన్ని తొందరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురా వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు ఏర్రం సాగర్, గూడ తిరుపతి, ఎడ్ల వెంకట్ రెడ్డి, మాతంగి పరమేశ్వరి-రవీందర్, కో-ఆప్షన్ సభ్యులు తేజశ్రీ, మన్నే జయచందర్, నాయకులు అడిచేర్ల సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలి

### కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల, జూన్ 28 (మనం న్యూస్)ః తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి శివశిష్ సింగ్‌తో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖలు, పురపాలక సంఘాలు, పరిశ్రమలు, సింగరేణి సంస్థ అధికారులతో తెలంగాణకు హరితహారం లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు స్వచ్ఛమైన వాయువుతో పాటు సమతుల్య వాతావరణం అందించి ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పూర్తి చేయాలని, 2023-24 సంవత్సరానికి గాను జిల్లాకు 44 లక్షల మొక్కలు నాటడం లక్ష్యాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. కోతులు, వన్యప్రాణుల కోసం అటవీ ప్రాంతంలో అనేక రకాల పండ్ల జాతి మొక్కలు పెంచడం ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో శాఖల వారిగా కేటాయించిన లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా సాధించాలని, ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని 4 రోజుల్లో పూర్తి చేయాలని, జిల్లా వ్యాప్తంగా శాఖలకు కేటాయించిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారం లోగా పూర్తి చేయాలని, ప్రతి రోజు నివేదికను అందించాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని తెలిపారు. పంచాయతీరాజ్, రాష్ట్రీయ రహదారుల ఇరుప్రక్కలా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, డి.ఎఫ్.ఓ., మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సింగరేణి సంస్థ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు,ఈ.జి.ఎస్. ఎ.పి.ఓ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు బిజెపి నాయకులకు ఘన స్వాగతం పలికిన నాయకులు



హుజురాబాద్ రూరల్, జూన్ 28 (మనం న్యూస్)ః మధ్యప్రదేశ్ రాష్ట్రం భూపాల్ లో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్, ఖమ్మం, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల స్వల్ప కాలిక విస్తారకులకు కాజీపేట రైల్వేస్టేషన్ లో ఆయా జిల్లాల పరిధిలోని బిజెపి రాష్ట్ర జిల్లా నాయకు కలిసి ఘనంగా స్వాగతం పలికారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పోలింగ్ బూత్ పరిశీలన కోసం వచ్చిన తమిళనాడు బిజెపి శ్రేణులను బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్, బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారందరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో బిజెపి పోలింగ్ బూత్ ను మరింత పటిష్ట పరిచయడానికి జాతీయ నాయకత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా లోగడ అనేక కార్యక్రమాలను నిర్వహించి, వాస్తవ స్థితిగతులను తెలుసుకుందన్నారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల స్వల్ప విస్తారకులు జిల్లావ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ పరిధిలో పర్యటిస్తారని, బూత్ బలోపేతంపై దృష్టి సారిస్తారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ బిజెపి పోలింగ్ బూత్ కమిటీ బాధ్యులు సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండాలని సూచించడం జరిగిందని, ఆదిశగానే బూత్ కమిటీ బాధ్యులు సమాజ సేవలో రాణించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పోలింగ్ బూత్ బలోపేతం లక్ష్యంగా బిజెపి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. తమిళనాడు బిజెపి శ్రేణులు, స్వల్ప విస్తారకులు జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో , ప్రతి గ్రామంలో ప్రతి పోలింగ్ బూత్ లో పర్యటిస్తారని చెప్పారు. జిల్లా బిజెపి శ్రేణులంతా స్వల్ప విస్తారకులకు తగిన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం తమిళనాడు నుండి వచ్చిన సల్ప విస్తారకులు తమకు కేటాయించిన మండలానికి , ఆయా బిజెపి మండల అధ్యక్షులతో బయలుదేరి వెళ్లారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కళ్లెం వాసుదేవ రెడ్డి బత్తుల లక్ష్మీనారాయణ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు విక్రయించాలి

### ఎమ్మెల్యే సతీష్ కుమార్



చిగురుమామిడి, జూన్ 28 (మనం న్యూస్)ః రైతులకు నాణ్యమైన ఎరువులను, విత్తనాలను విక్రయించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో మాజీ ఎంపీపీ తాడూరి కిష్టయ్య ఏర్పాటుచేసిన ఫర్టిలైజర్స్ షాప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫెర్టిలైజర్స్ షాప్ ను రైతులు సద్వినియగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన మందులను,విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. అనంతరం రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్, స్థానిక సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,సింగిల్విండో చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి,హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్ పర్సన్ రామోజీ రజిత కృష్ణమాచారి,సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ కరివేద మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మెడబోయిన తిరుపతి, నాయకులు పెద్దపెల్లి అరుణ్ కుమార్,గాగిరెడ్డిపల్లి సర్పంచ్ సన్నిల వెంకటేశం,బిఆర్ఎస్ నాయకులు వంతడుపుల దిలీప్ కుమార్,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం



కరీంనగర్ క్రైం, జూన్28( మనంన్యూస్)కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ అన్నయ్య కుటుంబానికి బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కానిస్టేబుల్ అన్నయ్య గత సంవత్సరం డిసెంబర్ 27న గుండెపోటుతో మృతి చెందారు. ప్రభుత్వం భద్రత పథకం కింద మంజూరు చేసిన 8 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని పోలీసు కమీషనర్ ఆయన భార్య శారద, ఇద్దరు పిల్లలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ముని రామయ్య, సూపరింటెండెంట్ కళాధర్ సీనియర్ అసిస్టెంట్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ఇన్స్పెక్టర్లకు డిఎస్పీలుగా పదోన్నతి

### పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శ్రీ ఎగ్గడి భాస్కర్



జగిత్యాల, జూన్ 28 (మనం న్యూస్)జిల్లా లో ఇన్స్పెక్టర్లుగా పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డీఎస్పీలుగా పదోన్నతి పొందిన రాజశేఖర్ రాజు, శ్రీనివాస్ లు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపుఅన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలు రాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ అన్నారు.

## ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ అందజేత



కొత్తపల్లి, జూన్ 28( మనం న్యూస్)ఇండియన్ యూత్ సెక్యూరిటీ ఆరగ్నైజేషన్, ఆంటీ కరెప్షన్ టీమిండియాకు చెందిన ఆర్గనైజర్ గన్ శ్యామ్ ఓజా ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆటో డ్రైవర్ లకు యూనిఫామ్‌లను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆటో డ్రైవర్స్ కి యూనిఫామ్ అందించడంతోపాటు ట్రాఫిక్ రూల్స్ పైన రోడ్ సేఫ్టీ సర్వీసెస్ పైన అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అనుమాండ్ల చంద్రమౌళి , పెంటి రాజమౌళి, కారం రవి ప్రసాద్, చింతల శ్రీనివాస్ రెడ్డి, చిటుకూరి శ్రీనివాస్, మేకల పోచ మల్లు, రాజేందర్, జంగంపల్లి లింగేష్, గుడిపాక రవి ఆటో యూనియన్ సభ్యులు, అటో అధిక సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.



## అలుచింతల మాలల అలంకరణలో శ్రీదుర్గాభవానీ

కరీంనగర్,జూన్28( మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని అలుచింతల మాలలతో అలంకరించారు. ఆలయ పూజారులు అమ్మవారికి విశేష హారతులిచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీ 102వ జయంతి



ఇల్లందకుంట,జూన్28( మనం న్యూస్): మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పి.వి నరసింహారావు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగిలే రామారావు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన దార్శనికుడు తెలంగాణ ముద్దుబిడ్డ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్, గడపురం మహేష్, గుండ్ల వెంకన్న,ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### డిఈఓకు వినతిపత్రం అందజేత



సిరిసిల్ల టౌన్,జూన్ 28( మనం న్యూస్): అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం డి ఈ ఓ కు వినతిపత్రం అందజేశారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ పెంచల రవి గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొన్ని పాఠశాలలో బుక్స్ మరియు స్కూల్ డ్రెస్సులు అమ్మడం జరుగుతుందని , ప్లే గ్రౌండ్ లేకుండా ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడుతామని తెలిపారు. డీఈ ఓ కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ ఇల్లందుల ప్రకాష్, మండల అధ్యక్షులు మట్ట నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నాపూర్‌లో డిజిటల్ విద్యాబోధనకు శ్రీకారం




శంకరపట్నం, జూన్ 28(మనం న్యూస్): శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ విద్యా బోధనను బుధవారం జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాసరెడ్డి ఐ ఎఫ్ పి స్క్రీన్ ను ప్రారంభించి డిజిటల్ తరగతి విద్యాబోధనకు శ్రీకారం చుట్టారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కన్నాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో కూడా ముందున్నారని ఆయన తెలిపారు.అనంతరం రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొని పథకాలు సాధించిన ఆస్మిన్, హాస్యశ్రీ(రజతప తకం) ఐశ్వర్య(కంచు పతకం)విద్యార్థినులను అభినందించారు. ఉపాధ్యాయులను, పి ఇ టి గోపాల్ , కోచ్ సంపత్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకటరమణ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.10లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

చిగురుమామిడి, జూన్ 28( మనం న్యూస్): ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబసభ్యులకు తపాల శాఖ ప్రమాద బీమా సొమ్ము మంజూరు చేసింది. చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామానికి చెందిన గూడూరు స్వామి రెడ్డి ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందాడు. ఆయన తపాల శాఖలో ఉన్న ప్రమాద బీమా పథకాన్ని తీసుకోవడంతో అతడి కుటుంబానికి రూ.10లక్షలు బీమా సొమ్మును మంజూరు చేసింది. ఈ మేరకు తపాల శాఖ మంజూరు చేసిన రూ.10లక్షల చెక్కును కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ కె.శ్రీనివాస రావు బాధితుడి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే అనేక పథకాలు తపాల శాఖలో అందుబాటులో ఉన్నాయని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాద బీమా పేద, మధ్య తరగతి ప్రజలకు తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉందని, సంవత్సరానికి రూ.399తో టాటా, రూ. 396తో బజాజ్ బీమా తీసుకుంటే ప్రమాదవశాత్తు జరిగే ఘటనలో మరణిస్తే వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ నెల 30వ తేది వరకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామని, ప్రతి పోస్ట్ ఆఫీస్ లో ఈ బీమా చేసుకోవచ్చనని సూచించారు. గ్రామ సర్పంచ్ పీచు లీల




మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ పోస్టల్ బీమా చేసుకోవాలని, మరణించిన కుటుంబానికి ఆసరాగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ నాగిరెడ్డి రాజు, ఐపిపిబి బ్రాంచ్ మేనేజర్ తొర్తి రాజేష్, రేవతి, టాటా అధికారి వీరేందర్, మెయిల్ ఓవర్సీస్ రాజు, బిపిఎం రవీందర్, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి బోనాలలో పాల్గొన్న ఎమ్మెల్యే దాసరి



సుల్తానాబాద్,జూన్ 28 మనం న్యూస్ : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాలలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ పోచమ్మ బోనాలు,అంగరంగ వైభవంగా డప్పు సప్పుల్లతో,ఇంటింటికి బోనం పాలు,బెల్లంతో పాటు నూనె,మట్టి కుండలో పసుపుబోనం వండి,వేపాకు చుట్టూ కట్టి మహిళలు బోనం తలపై మోసుకెళ్లి పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద ఉన్న మాతృదేవికి గాజులు చీరలతో సహా, బోనం బియ్యం సమర్పించుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దీవెనలు ప్రజలందరికీ అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాంగా ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నారు. గ్రామ ప్రజలందరూ అమ్మ వారికి అమ్మవారికి బోనం సమర్పించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ పారిశ్రామికశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రాల మల్లేష్,ఉపాధ్యక్షులు చొప్పరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కంకణాల సతీష్,డైరెక్టర్లు లక్ష్మీ రాజా,రవి, కనకయ్య, కంకణాల కనకయ్య,కంకణాల శ్రీనివాస్,సానవేణి లాస్మ య్యక, వి.లక్ష్మీనారాయణ,మాజీ అధ్యక్షులు వి.రవి పాలకవర్గం పాల్గొన్నారు.

## త్యాగాల పవిత్ర పండుగ బక్రీద్

### మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి



పెద్దపల్లి, జూన్ 28 (మనం ప్రతినిధి): ముస్లీం సోదరీమణులు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే త్యాగాల పవిత్ర పండుగ బక్రీద్ పండుగని మున్సిపల్ చైర్మన్ దాసరి మమతారెడ్డి అన్నారు. గురువారం బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఈద్గా కాలనీ వద్ద జరుగుతున్న శానిటేషన్ పనులను మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డితోకలిసి పర్యవేక్షించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ జరుపుకోవాలని ముస్లీం సోదరి సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాహీద సబీర్ ఖాన్, ఏఈ సతీష్, మనోహర్, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్‌కుమార్, శంకర్, పాల్గొన్నారు.

# అందుబాటులోకి అత్యాధునిక కంటి శస్త్ర చికిత్స


### ఫాకో మిషన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

కరీంనగర్ బ్యూరో,జూన్28 (మనం న్యూస్): కంటి సమస్యలతో బాదపడే వారికి ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అదునాతన కంటిఆపరేషన్ చేసే ఫాకొయంత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రులలో అదునాతన పరికరాల ద్వారా కాంటరాక్ట్ ఆపరేషన్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఫాకో మిషన్ ను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫాకో మిషన్ గురించి కలెక్టర్ వివరిస్తూ, కంటి సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అత్యాదునిక పరికరాలతో వైద్య సేవలను అందించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 30లక్షలతో ఫాకొ మిషన్ లను అందించిందన్నారు. ఈ పరికరం ద్వారా కత్తిగాట్లు, పట్టీలు కట్టుకొని ఎక్కువ కాలం ఉండాల్సిన అవసరం లేకుండా చిన్న గాటుతో కంటిఆపరేషన్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కంటివెలుగు కార్యక్రమం ద్వారా ఆపరేషన్ అవసరమని గుర్తించిన వారికి ఈ మిషన్ ద్వారా ఆపరేషన్ చేసేలా సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతొ పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లలితాదేవి, హాస్పిటల్ సూపర్డెంట్ కృష్ణ ప్రసాద్, ప్రభుత్వ



మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ. అదనపు ఖ్షైనవీన, డాక్టర్ రత్నమాల తదితరులు పాల్గోన్నారు.

## 1976-77పూర్వ విద్యార్థులచే ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు



కాల్వశ్రీరాంపూర్,జూన్ 28 మనం న్యూస్ : కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జెడ్పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో 1976,77 వ సంవత్సరంలో చదివినటువంటి పూర్వ విద్యార్థులచే గత సంవత్సరం 8,9,10 తరగతిలో అత్యధిక ప్రతిభ కనబరిచి మొదటి,రెండవ,మూడవ ర్యాంకు విద్యార్థులకు నగదును అందజేసి తదనంతరం పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేయడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలను వారి పూర్వ విద్యార్థుల స్మారక అర్థం ప్రతి సంవత్సరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇస్తున్నామని ఈ సందర్భంగా వారిని గుర్తు చేసుకుంటూ వారి తీపి జ్ఞాపకాలను ఈ సందర్భంగా నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాజయ్య,ప్రధానోపాధ్యాయులు రమేష్,పూర్వ విద్యార్థులు శశికాంత్‌రెడ్డి,రాజన్న,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

ముత్తారం,జూన్ 28 మనం న్యూస్ : ముత్తారం మండల కేంద్రంలో బుధవారం ఏఐసీసీ కార్యదర్శి,మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పీవీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంథని నియోజకవర్గానికి నాలుగు సార్లు శాసనసభ సభ్యులుగా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా,కేంద్ర మంత్రిగా,దక్షణ భారతదేశం నుండి ప్రధానమంత్రిగా ఎన్నికైన ఏకైక నాయకుడని కొనియాడారు. ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు అందించడం జరిగిందని,దేశ ప్రధానిగా వారు తీసుకొచ్చినటువంటి ఆర్థిక సంస్కరణలు ఈ దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాయని తెలిపారు. ప్రపంచ దేశాలు ఆర్థిక మాద్యంలో కొట్టుమిట్టాడుతుంటే భారతదేశం బలంగా నిలబడడానికి కారణం పీవీ నరసింహారావు తీసుకువచ్చినటువంటి సంస్కరణలే కారణమన్నారు. 13 భాషలు మాట్లాడగల బహుభాషా కోవిదులని తెలిపారు. శ్రీధర్‌బాబు నాయకత్వంలో పీవీ ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచి తూటి రజిత రఫీ,గాధం శ్రీనివాస్,దాసరి చంద్రమౌళి,తీగల సత్యనారాయణరావు,కసివోజుల శ్రీనివాస్,చెల్కల జితేందర్‌యాదవ్,బియ్యాని మహేందర్,బూడిది శ్రీనివాస్,కుక్కల చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే సమాచారం అందించాలి

### - నేరాల నియంత్రణ,ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత

### - సుల్తానాబాద్ సీఐ జగదీష్

సుల్తానాబాద్,జూన్ 28 మనం న్యూస్ : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామునిపల్లి గ్రామంలో బుధవారం సుల్తానాబాద్ సీఐ జగదీష్ ఆధ్వర్యంలో ఎస్ఐ విజేందర్ వాహన పత్రాలు సరిగా లేనటువంటి 39 బైకులు,ఒక ఆటో,ఒక ట్రాలీ లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ సీఐ జగదీష్ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత అని,గ్రామాల్లో కొత్త వ్యక్తులు,నేరస్తులు,షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని,యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్‌కి కాల్‌చేయాలని సూచించారు. సైబర్ నేరాలు,మోసగాళ్ల ఫోన్ కాల్స్,మెసెజ్‌లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైనింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు.గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ ,కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని,భద్రతా





పరమైన అంశాలలో సీసీకెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజేందర్,జూలపల్లి ఎస్ఐ వెంకట కృష్ణ,వినత, కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఓటరు జాబితా లక్ష్యంగా పనిచేయాలి

## పెండింగ్ దరఖాస్తులు జులై 13లోపు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి, జూన్ 28 (మనం ప్రతినిధి): స్వచ్ఛ ఓటరు జాబితా తయారు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని,భారత ఎన్నికల కమీషన్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. జిల్లా కలెక్టర్‌లోని వీడియో సమావేశ మందిరంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణతో కలిసి జిల్లాలోని తహశీల్దార్‌లతో జూమ్ వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై భారత ఎన్నికల కమీషన్ నిర్వహించిన సమావేశంలోస్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించారని, ఓటర్ల జానభా నిష్పత్తి, పురుష, స్త్రీ ఓటర్ల నిష్పత్తి పోలింగ్ కేంద్రాల వారీగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ తహశీల్దార్లకు సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు, ఆమోదించిన దరఖాస్తులకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్‌సూచించారు. ఓటరు జాబితాలో ఉండి మరణించిన వారి పేర్లను ఫామ్-7తో తొలగించాలని, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు జారీ చేసిన మరణ ధృవీకరణ పత్రం ఆధారంగా జాబితా నుంచి పేర్లు తొలగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే పూర్తి చేసి, సదరు వివరాలను బి.ఎల్.ఓ యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. 6ఓట్ల కంటే అధికంగా ఒక ఇంటిలో ఉంటే ఆఇంటి నెంబర్‌కు ఎన్నికల నిమిత్తం సబ్ నెంబర్లు ఇచ్చి ఓటర్లుగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో దాదాపు 7వేల72 ఓటర్లు ఇంట్లో 6ఓట్ల కంటే అధికంగా ఉన్న క్యాటగిరిలో ఉన్నారని, వీరి దగ్గర నుంచి ఫారం 8 తీసుకొని ఆఇంటి నెంబర్, సబ్ నెంబర్లను సృష్టించి నమోదు



చేయాలని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితా సవరణ, ఓటర్ల తొలగింపు, నూతన ఓటర్ల నమోదు జులై 13నాటికి పూర్తి చేయాలని, ఆగష్టు 2న డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురించాలని అన్నారు. జిల్లాలో ప్రతి దరఖాస్తు యెక్క ఫైల్ అందుబాటులో ఉండాలని, ఎన్నికల కమీషన్ జారీ చేసిన నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ పకడ్బందీగా స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పన దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు వెంటక మాధవరావు, వీరబ్రహ్మాచారి, తహశీల్దార్లు, ఎల క్షన్ డి.టి.ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కళ నెరవేరింది

### జూలపల్లి టూ పెద్దపల్లి డబుల్ రోడ్డు మంజూరు

### రూ.19.80కోట్ల నిధులు మంజూరు



పెద్దపల్లి, జూన్ 28 (మనం ప్రతినిధి): దశాబ్దాల కళ నెరవేరింది. జూలపల్లి నుంచి పెద్దపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు కావడంతో పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.19.80కోట్ల రూపాయలు మంజూరు చేసింది. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి డబుల్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని సీఎం కేసీఆర్‌ను విన్నవించడంతో సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి నిధుల విడుదల కోసం ఆదేశించారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో నిధులు విడుదల చేసినట్లు రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. డబుల్‌రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంత్రి ప్రశాంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ఉన్నారు.

# గ్రూపు4పరీక్ష కేంద్రాలుగా ఉన్న 17పాఠశాలలకు జులై1న సెలవు

### జిల్లా విద్యాధికారి డి.మాధవి

పెద్దపల్లి, జూన్ 28 (మనం ప్రతినిధి): జిల్లాలో గ్రూపు4 పరీక్ష కేంద్రాలుగా ఉన్న 17పాఠశాలలకు జులై 1వ తేది శనివారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మారం మండలంలోని సాయి మణికంఠ మోడల్ స్కూల్, తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల, జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్, పాలకుర్తి మండలంలోని యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, పెద్దపల్లి మండలంలో గీతాంజలి హైస్కూల్, ట్రినిటి మోడల్ సెకండరీ స్కూల్, జెడ్పీహెచ్ ఎస్ బాలికలు, రామగుండం మండలం బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్, కృష్ణవేణి హైస్కూల్, నారాయణ హై స్కూల్, రావుస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, సచిదేవ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, సెంయింట్ క్లైర్ హైస్కూల్, గోదావరిఖని జడ్పీహెచ్ ఎస్ బాలికలు, జ్యోగినగర్ ఎన్టిపిసి జెడ్పిహెచ్ఎస్, జెడ్పీహెచ్ఎస్ రామగుండం, సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ పాఠశాలలోగ్రూప్ 4పరీక్షలు జరుగుతాయని, జులై 1న ఈపాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నామని విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనించాలని, గ్రూప్ 4 పరీక్షలు నిర్వహించబడని పాఠశాలలు యధావిధిగా తరగతులు జరుగుతాయని విద్యాధికారి డి.మాధవి ఆప్రకటనలో పేర్కొన్నారు.

### శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల

# అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### కరీంనగర్ మేయర్ సునీల్ రావు



కరీంనగర్, జూన్ 28 (మనం న్యూస్): నగరంలోని శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల డివిజన్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా బుధవారం నగర పాలక సంస్థ కమిషనర్ సేవా ఇస్లావత్‌తో కలిసి నగరంలోని రెండవ డివిజన్ తీగలగుట్టపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా విద్యారణ్య పురి రోడ్డు నెం2 లో స్థానిక కార్పొరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్‌తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 11 లక్షల నిధులతో ఏర్పాటు చేయనున్న సిసి డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. శివారు ప్రాంతాలతో పాటు విలీన గ్రామాల డివిజన్లను అభివృద్ధి పరిచే కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ఇ నాగమల్లేశ్వర్ రావు, ఇఇ మహేందర్, డిఇ మసూద్ అలీ, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# బిసిల పట్ల ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలది కపట ప్రేమ

### మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ శ్రావణి

జగిత్యాల, జూన్ 28 (మనం న్యూస్): ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌లు బిసిల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బోగ శ్రావణి విమర్శించారు. బుధవారం జగిత్యాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిసిలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను తుంగలో తొక్కుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ బిసిల సంక్షేమం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బిసి రిజర్వేషన్ ప్రకారం కేటాయించిన రూరల్ ఎంపిపి, మున్సిపల్ చైర్మన్ పదవులను ఓసిలకు కట్టబెట్టిన ఆయన నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ముదిరాజ్‌ల పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల గురించి నోరుమెదపని సంజయ్‌కుమార్ ముదిరాజ్, గంగపుత్రుల పట్ల సవతి ప్రేమను ఒలకబోస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మత్స్య సంపద యోజన కింద మత్స్యశాఖ కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుకోడానికి ఫిష్ పాండ్స్, టు వీలర్, ఫోర్ వీలర్లను సబ్సిడీ పై నిధులు కేటాయిస్తే వాటి కి పేరు మార్చి బిఆర్ఎస్ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందని శ్రావణి విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం ఆవిర్భవించిన అనంతరం గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారన్నారు. మద్యం దుకాణాలతో పాటు బెల్టుషాపులను విచ్చలవిడిగా ఏర్పాటు చేయిస్తూ గీత కార్మికుల పొట్ట కొడుతున్నార ని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీరా కేఫ్‌ల వల్ల ఎంత మందికి గీత కార్మికులు లబ్ధిపొందుతున్నారో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎబివిపి ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కార్యక్రమం పట్ల విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాల్సిన అధికార పార్టీలో కొనసాగుతూ, పరిష్కార మార్గం చూపకుండా విమర్శలకు దిగడం సరైంది కాదని హితవు పలికారు. యావత్ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ కుటుంబ, నియంత పాలన పట్ల విసిగిఉన్నారని, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీని, పార్టీ ప్రజాప్రతినిధులను ఇంటికి సాగనంపేదుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో బిజెపి జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట వరుణ్ కుమార్, జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షులు మాడిశెట్టి మల్లేశం, బీజేవైఎం సారంగాపూర్ మండల అధ్యక్షులు వెంకటేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు నక్క జీవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగరాజం మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### సివిల్స్ శిక్షణ కోసం

# దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఎడి రవీందర్ రెడ్డి

మంచిర్యాల, జూన్ 28 (మనం న్యూస్): షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ స్టడీ సర్కిల్ లో సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షల అభ్యర్థుల కోసం పది నెలల రెసిడెన్షియల్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పి.రవీందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన రాత పరీక్షను హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ లో జూలై 9వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. వంద ప్రశ్నలు కలిగిన జనరల్ స్టడీస్ పరీక్ష, 40 ప్రశ్నలు కలిగిన సి-శాట్ పరీక్ష మొత్తం 140 ప్రశ్నలతో కూడిన ఈ పరీక్షను రాసేందుకు 3 గంటల సమయం ఉంటుందని, ఈ పరీక్ష ద్వారా రాష్ట్ర స్టడీ సర్కిల్-హైదరాబాద్ నుండి వంద మందిని ఎంపిక చేస్తారని తెలిపారు. ఇందులో షెడ్యూల్ కులాలకు 75 సీట్లు, వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు 15, షెడ్యూల్ తెగలకు 10 సీట్లు కేటాయించనున్నట్లు వివరించారు. మొత్తంలో 33.33 శాతం మహిళలకు, 5 శాతం దివ్యాంగులకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత గల పట్టభద్రులు రాష్ట్ర స్టడీ సర్కిల్‌లో ప్రవేశ పరీక్ష కోసం జూలై 2వ తేదిలోగా ఆన్‌లైన్‌లో డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.టిఎస్‌స్టడీసర్కిల్.సిఓ.ఇన్ వెబ్ సైట్‌లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## బిసి బంధు అమలు చేయాలని..
## బిసి సంఘాల ఐక్యవేదిక నిరసన దీక్ష




మంచిర్యాల, జూన్ 28 (మనం న్యూస్)ః రాష్ట్ర వ్యాప్తంగా 56 శాతం ఉన్న బిసి కులాలకు బిసి బంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బిసి ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 54.75 ఓటరల్ల శాతమున్న బిసిలు ఎన్నికలను శాసించే స్థాయిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా బిసిలతోనే సాధ్యమవుతుందన్న విషయం బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించి, బిసిల పట్ల వివక్ష చూపిస్తుందన్నారు. రాష్ట్రంలో 130 కులాలు బిసిలుంటే 125 కులాలు విద్య, ఉద్యోగం ఆర్థిక రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకబడిన వారేనన్నారు. బిసిలు ఆత్మగౌరవంతో జీవించాలన్న ఆలోచన బిఆర్ఎస్ ప్రభుత్వానికుంటే తక్షణమే బిసి బందును అమలు చేసి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మాట నిలబెట్టుకోని ఎడల రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అధికార పార్టీని బీసీలంతా ఏకమై ఓటు ఆయుధంతో తగిన గుణపాఠక చెప్పడం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, కో- కన్వీనర్ సంగం లక్ష్మణ్, నాయకులు గజెల్లీ వెంకన్న, నల్ల రవి, సంగేపు ఎల్లన్న, రాస మల్ల కుమార్, చంద్రగిరి చంద్రమౌళి, శ్రీపతి రాములు, కీర్తి బిక్షపతి, చొప్పరి రామస్వామి, బిహోజి భాస్కరాచారి, కాగితాల సత్యనారాయణ, వలుస శ్రీనివాస్, అనసూరి శ్రీనివాస్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంధు అమలు చేయాలి

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవికృష్ణ

కరీంనగర్, జూన్ 28 (మనం న్యూస్)ః బిసిలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం వద్దని, అర్హులైన వారందరికీ బిసి బంధును వర్తింపజేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బిసిల రాజకీయ బాట సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిల వాటా ఎవరిచ్చే భిక్ష కాదని, అది బిసిలందరి హక్కని, రాష్ట్రంలోని బిసిలందరికీ న్యాయపరంగా అందే ప్రయోజనాలు రాకపోతే పోరాడి సాధించుకుంటామన్నారు. జనాభా దామాషా ప్రకారం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు సీట్లు కేటాయించాలన్నారు. కేంద్రంలో బిసి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బిసిల జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి విద్యార్థి కేంద్ర సంఘం అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ 10 వేల ర్యాంక్ నిబంధన ఎత్తివేయాలని బిసిలకు కూడా పూర్తి ఫీజ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎవరికి లేని క్రిమిలేయర్ బిసిలపై ఎందుకు రుద్దుతున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎఖి ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాజుల నాగరాజు,ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ యాదవ్,విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ ,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల అంజయ్య గౌడ్, జిల్లా




ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్, కాయితోజూ బ్రహ్మచారీ, జిల్లా కార్యదర్శులు కోల అంజయ్య, కొట్టే రవీందర్,అధికార ప్రతినిధులు పెంట శ్రీనివాస్, దుంపట మురళి, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి, యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు కాస రాజు,నాయకులు బండారి శేకర్,బియ్యాన్ని తిరుపతి, బోయిని ప్రశాంత్,ఆకుల సురేష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని పాఠశాలలపై
## కేసులు నమోదు చేయాలి: ఎస్ఎఫ్ఐ




సిరిసిల్ల టౌన్, జూన్ 28 (మనం న్యూస్)ః జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద అనిల్ కుమార్, మల్లారపు ప్రశాంత్‌లు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ విద్యా సంవత్సరం విచ్చలవిడిగా ప్రైవేట్ కార్పొరే ట్ శక్తులు ప్రవేశించాయని ఎలాంటి అనుమతులు లేకుండా స్వేచ్ఛగా అడ్మిషన్లు చేస్తూ తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అలాంటి విద్యాసంస్థలను అరికట్టాల్సిన సంబం ధిత విద్యాశాఖ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. తక్షణమే ప్రతి ఒక్క పాఠశాలను తనిఖీ చేసి నిబంధనలకు పాటించని పాఠశాలలను సీజ్ చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్, సహాయ కార్యదర్శి సొల్లు సాయి, జిల్లా నాయకులు వేణు, తనీష్, రాకేష్, కళ్యాణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూములను దోచుకున్న ఎమ్మెల్యేను బర్తరఫ్ చేయాలి

## ఎండోమెంట్ భూములపై
## రైతుబంధు పొందుతున్న ఎమ్మెల్యే దాసరి
## ఆర్‌హెచ్‌సి రాష్ట్ర అధ్యక్షులు భూపాల్

ఎద్దపల్లి ,జులై 28 (మనం ప్రతినిధి): పెద్దపల్లి మండలంలోని కాసులపల్లి శ్రీరంగనాయక స్వామి దేవస్థానం భూములను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దోచుకొని ఆక్రమించుకున్నారని వాటిపై అక్రమంగా రైతుబంధు పొందుతున్నారని రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్ ఆరోపించారు. బుధవారం శ్రీరంగనాయకస్వామి దేవాలయ భూములను రాష్ట్ర దేవాలయాల పరిరక్షణ శాఖ అధ్యక్షుడు చీకటి రాజుతో కలిసి పరిశీలించిన ఆయన జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ అండదండలతో పదేళ్లుగా దేవాలయ భూములను అనుభవిస్తూ, తన పేరున పట్టా చేయించుకున్నాడని మండిపడ్డారు. దాదాపు 27ఎకరాల భూమిని తన కుటుంబ సభ్యుల పేరున పట్టా చేయించుకొని మిగతా భూమిని పేద రైతుల పేరును ప్రస్థావిస్తూ, సీఎం కార్యాలయంలో పైరవీలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఎన్నికల ఆఫ్‌డవిట్‌లో తప్పుడు లెక్కలు చూపించి ఎమ్మెల్యేగా గెలుపొందిన దాసరి మనోహర్‌రెడ్డిని తక్షణమే అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

### గోత్యలకు ప్రభుత్వానిదే బాధ్యత

కోట్లమంది హిందువుల ఆరాధ్య దైవమైన గోవులను వధించడం చట్టరీత్యా నేరమని, రాష్ట్రంతో జరుగుతున్న గోహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని గోరక్షక్ జాతీయ అధ్యక్షుడు గిరిదారిలాల్ డిమాండ్ చేశారు. బక్రీద్ సందర్భంగా గోవులను వదించకుండా చూసే బాధ్యతను గోరక్షలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా గోరక్షక్ అధ్యక్షుడు జాపతి రాజేశం మాట్లాడుతూ గోవులను వధించేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునేలా ఫిర్యాదులు చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో ఆర్‌హెచ్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొడాలి రాజు, ప్రధాన కార్యదర్శి చందు యుగేందర్, కార్యదర్శి డా.నూతన్ చల్లా వడియార్, నాయకులు ఖండేశ్వర్ తులసిరాం, వేల్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## నంబర్ ప్లేట్ తప్పని సరిగా ఉండాలి

### వాహనాలు తనిఖీ..
### స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పెద్దపల్లి పోలీసులు

పెద్దపల్లి,జులై28(మనంప్రతినిధి)ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్ తప్పని సరిగా ఉండాలని, వాహనాలకు పత్రాలు కలిగి ఉండాలని పెద్దపల్లి సీఐ అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయం వద్ద అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. నంబర్ ప్లేట్ లేకుండా, నంబర్ ప్లేట్ టాంపరింగ్‌తో నడుపుతున్న 40వాహనాలను పట్టుకొని వారికి కౌన్సిలింగ్ చేశారు. ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు తమ తమ వాహనాలకు నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని, అలాగే డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పని సరిగా కలిగి ఉండాలని తెలిపారు.



పట్టుకున్న వాహనాలకు జరిమానా విధించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి ఎస్సై మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.